క్లుప్తంగా

తగ్గిన మినుముల ధర

పెద్దముడియం : గత పది రోజుల క్రితం రూ.8000 ధర పలికిన మినుములు ఇప్పుడు రూ.7000ల చేరుకుంది. పది రోజులకే రూ.1000 తగ్గడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట దిగుబడి నామ మాత్రంగా ఉండడం, రేటు కూడా తగ్గిపోవడంతో నష్టాలను చవిచూడాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. తమిళనాడులో పంట దిగుబడి మొదలు కావడంతో మన దగ్గర పండిన మినుములకు డిమాండ్ తగ్గిందని దీంతో మరింత రేటుతగ్గే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కొండాపురం : మండల పరిధిలోని తాళ్లప్రొద్దుటూరు గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా వైఎస్ ఏవీఆర్ మరియు ఎంఎస్సార్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఆర్.హరినారాయణరెడ్డి తెలిపారు. బుధవారం ఈ క్రికెట్ పోటీలను తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ జె.రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

దర్గా వద్ద మసీదు నిర్మాణం వద్దంటూ వినతి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

జమ్మలమడుగు : స్థానిక టిక్కాయచేనువీధి సర్వేనంబర్ 427/ఏ1 స్థలంలో మసీదు నిర్మాణం చేపట్టనివ్వద్దు అంటూ 20వ వార్డు కౌన్సిలర్ షామీర్‌తో కలసి స్థానిక మహిళలు ఆర్డీఓ జి.శ్రీనివాసులకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ ప్రాంతంలో మహమ్మదీయ అహలె కమిటీ ఆధ్వర్యంలో మసీదు నిర్మాణం చేపట్టారు. ఇప్పుడు నిర్మించే మసీదుకు సమీపంలోనే మరో మసీదు ఉందని, ఇప్పుడు ఈ మసీదు కట్టడం తమ ప్రాంత వాసులకు ఇబ్బందులు వస్తాయని వారు ఆర్డీఓకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

నేడు వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ

ఎర్రగుంట్ల : స్థానిక రాణీవనంలోని ఎండీఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఉదయం 10 గంటలకు కొత్తగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పంపిణీ చేస్తారని కమిషనర్ పి.జగన్నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మండలంలోని చిలంకూరు గ్రామంలోని ఎంబీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నూతన పింఛన్లను పంపిణీ చేస్తారని ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి దండోరా పోరాటం

జమ్మలమడుగు : సమాజంలో అన్నివర్గాలను అభివృద్ధి చేయడం కోసమే మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో దండోరా పోరాటం చేస్తోందని మహాజన సోషలిస్టు పార్టీ నాయకుడు వై.చిన్నయ్య అన్నారు. బుధవారం సోషలిస్టు మహాజన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాత బస్టాండ్‌లో జెండాను ఎగురవేశారు.

పారిశుధ్య కార్మికులకు చలి దుస్తుల పంపిణీ



కార్మికులకు చలి దుస్తులను అందజేస్తున్న గుత్తిరెడ్డి చంద్రహాసరెడ్డి

చింతకొమ్మదిన్నె : కడప నగర పరిధిలోని 17వ డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బందితో పాటు పారిశుధ్య కార్మికులకు చలి దుస్తులను కార్పొరేటర్ గుత్తిరెడ్డి చంద్రహాసరెడ్డి బుధవారం సచివాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో 17వ డివిజన్ ఇన్‌చార్జ్ గుత్తిరెడ్డి లక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోలియో వ్యాక్సిన్‌ను వేయించాలి



చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యాధికారులు

చింతకొమ్మదిన్నె : మండలంలోని చిన్నారులకు పోలియో వ్యాక్సిన్‌ను వేయించాలని డీఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.నాగరాజు తెలిపారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన చిన్నారులకు పోలియో వ్యాక్సిన్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ ఉమామహేశ్వర్, డాక్టర్ మల్లీశ్వరి, మండల వైద్యాధికారి రాఘవేంద్ర, సీహెచ్‌ఓ టి.సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డిలు అన్నారు. మండలంలోని ఇప్పంట పంచాయతీ పరిధిలోని బోడెద్దులపల్లి గ్రామంలో బుధవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని పథకాలగురించి ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను అందించేందుకు వలంటీర్ వ్యవస్థ క్షేత్ర స్థాయిలో పనిచేస్తోందన్నారు. వలంటీర్ వ్యవస్థను ప్రతి రాష్ట్రంలోని ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్ధం అవుతోందన్నారు. రాష్ట్రంలో కొందరు ప్రతిపక్ష నాయకులు జగన్‌పై విషం చిమ్మేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, యూత్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు వేణుగోపాల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విద్యుత్ సమస్యలపై వచ్చిన వినతిపత్రాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్‌రామాంజులురెడ్డిలు తెలిపారు. కడప నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన బుధవారం విద్యుత్ శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. విద్యుత్ సమస్యలపై ప్రజలు ఇచ్చిన వినతులను ఎంత మేర పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. పూర్తి కాని సమస్యలను త్వరగా పూర్తి చేయాలని అదేశించారు.

వెంకటరెడ్డి జీవిత చరిత్ర పుస్తకాల వితరణ



పుస్తకాన్ని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ సంధ్యారాణికి అందిస్తున్న గంగాధరరెడ్డి

వేంపల్లె : కడప జిల్లా కమ్యూనిస్ట్ యోధుడు కామ్రేడ్ పాన్నతోట వెంకటరెడ్డి జీవిత చరిత్రను ఆయన కుమారుడు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ(రాష్ట్రపతి) అవార్డు గ్రహీత గంగాధరరెడ్డి ×కడప జిల్లా కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాణ శిల్పి కామ్రేడ్ పొన్నతోట వెంకటరెడ్డి₹ అనే పుస్తకాలను వితరణ చేశారు. బుధవారం ఇడుపులపాయలోని ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కె.సంధ్యారాణి, ఓఎస్డీ వైఎస్ గంగిరెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా వచ్చే జ్ఞానం అపారమైందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా, జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాతగా పొన్నతోట వెంకటరెడ్డి విశిష్టమైన కృషి చేశారన్నారు. ఆయన జీవిత చరిత్రను వెలుగులోకి తెచ్చిన రచయిత గంగాధరరెడ్డిని అభినందించారు.

పొలతలలో గాలిగోపురం పనుల పరిశీలన

పెండ్లిమర్రి : పొలతల శైవ క్షేత్రంలోని మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు ఏర్పాటు చేస్తున్న రాజగోపురం, ప్రాకారం పనులను బుధవారం దేవాదాయశాఖ ఈఈ శేఖర్, డీఈ గంగయ్యలు పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయించాలని ఆలయ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఈఓ మహేశ్వర్‌రెడ్డిలకు సూచించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం మల్లేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ప్రభుత్వ ఐటీఐలో నిరుద్యోగులకు శిక్షణ

చక్రాయపేట : చక్రాయపేట ప్రభుత్వ ఐటీఐలో నిరుద్యోగులకు ప్రత్యేక కోర్సులో శిక్షణ ఇచ్చి ఉపాధికల్పన కల్పించనున్నట్లు ప్రిన్సిపాల్ రాధాకృష్ణయ్య తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తమ ఐటీఐ నందు ఫిట్టర్ ప్యాబ్రికేషన్ కోర్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కోర్సులో 10వ తరగతి ఆపై ఇంటరు, డిగ్రీ, ఐటీఐ చదివిన నిరుద్యోగులు చేరవచ్చని తెలిపారు. పూర్తి వివరాల కోసం 8179643625 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునన్నారు.

పేదల జీవితాలకు భరోసా పింఛన్



సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, తదితరులు

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ పింఛన్ కానుక రూపంలో అందిస్తున్న నగదు ఎందరో పేదల జీవితాలకు భరోసాగా నిలుస్తోందని జెడ్పీటీసీ మహేశ్వరరెడ్డి అన్నారు. పింఛన్ వారోత్సవాలలో భాగంగా బుధవారం పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి వారు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ఎంపీడీఓ రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, డిష్ వెంకటరెడ్డి, రామమల్లేశ్వరరెడ్డి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల స్ఫూర్తి ప్రదాత లూయిూ బ్రెయిలీ



పులివెందులలో దివ్యాంగురాలికి దుప్పట్లు అందిస్తున్న అర్బన్ సీఐ రాజు



వేంపల్లెలో దివ్యాంగురాలికి చిన్నారికి పింఛన్ అందిస్తున్న ఐఈఆర్టీలు

పులివెందుల టౌన్ : దివ్యాంగుల స్ఫూర్తి ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంధులకు మార్గదర్శకుడిగా నిలిచారని అర్బన్ సీఐ రాజు అన్నారు. బుధవారం స్థానిక చిన్నన్న రూముల రోడ్డులోని భవిత సెంటర్‌లో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో అంధుల లిపి ప్రదాత లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ సీఐ రాజు హాజరై లూయీ బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి బ్రెయిలీ జన్మదిన కేక్‌ను కట్ చేసి దివ్యాంగులకు పంచిపెట్టారు. అలాగే మానవత సంస్థ సభ్యులు, గ్రంథాలయ అధికారి కృష్ణకిశోర్‌రెడ్డిలు సమకూర్చిన బ్లాంకెట్స్‌ను ఆయన దివ్యాంగులకు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే దివ్యాంగురాలు జాహ్నవి పుట్టిన రోజు సందర్భంగా తండ్రి గంగాధరరెడ్డి దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భవిత కేంద్ర టీచర్లు ప్రకాశమ్మ, స్వాతి, కేర్ టేకర్ కొండారెడ్డి, రిటైర్డు ఎంఈఓ సదాశివారెడ్డి, ఏఎస్ఐ చంద్రశేఖర్‌స్వామి, పెన్షనర్ల సంఘ నాయకులు మునిరెడ్డి, శివరామిరెడ్డి, నారాయణస్వామి, హరిచంద్రారెడ్డి, దివ్యాంగులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేంపల్లె : మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డు కాదని ఐఈఆర్టీలు యశోద, రామాంజులరెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి మాట్లాడారు. ప్రపంచ దేశాలు ఆయన పేరు మీద పోస్టల్ స్టాంపులు, కరెన్సీ, విద్యా సంస్థలు, పట్టణాలకు ఆయన పేర్లు పెట్టుకుంటున్నాయన్నారు. అనంతరం 5 మంది దివ్యాంగ చిన్నారులకు కొత్త పింఛన్లు మంజూరు చేయించిన ఎంఈఓ వీరారెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డిలకు భవిత కేంద్ర సిబ్బంది కృతజ్ఞతలు లెలలిపారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ ఆనంద, సీఆర్పీలు పాల్గొన్నారు.

చెన్నూరు : అంధుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ జయంతిని బుధవారం చెన్నూరులో ఘనంగా నిర్వహించారు. 5వ వార్డు ప్రాథమిక పాఠశాలలోని భవిత దివ్యాంగుల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగ పిల్లలకు బహుమతులు అందజేశారు. అనంతరం కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్ కళావతి, చెన్నమ్మ, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

గులాబీ పురుగు నివారణలో జాగ్రత్తలు అవసరం



పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

పెద్దముడియం : పత్తి పంటలో గులాబీ రంగు పురుగుల నివారణకు జాగ్రత్తలు ఎంతో అవసరం అని కేవీకే శాస్త్రవేత్తలు సునీల్, శ్రీవల్లి తెలిపారు. బుధవారం మండలంలోని గుండ్లకుంట గ్రామంలో పత్తి సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్ర వేత్తలు మాట్లాడుతూ పత్తి సాగులో మెలకువలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చునన్నారు. గులాబీ రంగు పురుగు నివారణకు గాస్పిప్లూర్ మిశ్రమాన్ని మూడు విడతలుగా పత్తిలో పిచికారి చేయాలన్నారు. వేసవి కాలంలో ముందస్తుగా ఎక్కువ శాతం పత్తిపంట సాగు చేయడం వలన గులాబీ రంగు పురుగు వస్తుందన్నారు. పత్తిలో తెగుళ్ల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ అరుణ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

8న బ్రాహ్మణ సంఘం వార్షికోత్సవం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వసంతపేటలోని పాత రాఘవేంద్ర స్వామి గుడిలో ఈనెల 8న ఉదయం 11 గంటలకు బ్రాహ్మణ సేవా సంఘం వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, రంజన్ శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలో భగవత్‌గీత పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం, బ్రహ్మశ్రీ తిప్పాబొట్ల వెంకట సుబ్బ అవధానుల సంస్మరణ సభ తదితర కార్యక్రమాలు ఉంటాయని వారు పేర్కొన్నారు.

మా గ్రామంలో పుష్కలంగా తాగునీరు

వేముల : మా గ్రామంలో తాగునీటి కొరత లేదని.. పుష్కలంగా తాగునీరు ఉందని.. కావాలనే టీడీపీ నాయకులు శ్రీనివాసులరెడ్డి, బీటెక్ రవిలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వేముల మండలం వి.కొత్తపల్లె గ్రామానికి చెందిన సుజాత, నరసింహారెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని వి.కొత్తపల్లె గ్రామంలో మంగళవారం టీడీపీ నాయకులు శ్రీనివాసులరెడ్డి, బీటెక్ రవిల పర్యటన సందర్భంగా గ్రామంలో తాగునీటి కోసం పొలాల వద్దకు వెళుతున్నారని వారు మాట్లాడటంపై సుజాత దంపతులు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మా గ్రామంలో మూడున్నరేళ్లుగా తాగునీటి సమస్య లేదన్నారు. మాకు 24 గంటలు తాగునీటి సరఫరా అవుతోందన్నారు. టీడీపీ నాయకులు సీఎం సొంత నియోజకవర్గంలో తాగునీటి దుస్థితి ఉందని.. తాగునీటి కోసం పొలాల వద్దకు వెళుతున్నారనడంలో వాస్తవం లేదన్నారు. వారు కావాలనే ప్రభుత్వంపై బురదజల్లి అప్రతిష్టపాలు చేయాలనే కుట్ర పన్నుతున్నారని వారు ఆరోపించారు. వాస్తవానికి గత టీడీపీ హయాంలోనే గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉండేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో నీటి కొరత లేదన్నారు. నేను మంగళవారం సాయంత్రం మా ఇంటి పక్కన ఉన్న మా అక్క ఇంటి వద్దకు వెళ్లి తాగునీటిని తెచ్చుకుంటుండగా.. టీడీపీ నాయకులు నా వద్ద నీటి బిందెను లాక్కొని సీఎం నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఉందని.. తాగునీటి కోసం పొలాల వద్దకు వెళుతున్నారని మాట్లాడటం వారి నీచ రాజకీయాలకు నిదర్శనమన్నారు.

కసనూరుకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించండి



ఓఎస్డీకి వినతిపత్రం అందజేస్తున్న శివప్రసాద్‌రెడ్డి

సింహాద్రిపురం : మండల పరిధిలోని కసనూరు గ్రామానికి గతంలో ఉన్న ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉద్యాన శాఖ రాష్ట్ర మెంబర్ శివప్రసాద్‌రెడ్డి పాడా ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గతంలో ఉన్న ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కొండాపురం : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బురుజుపల్లె గ్రామంలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటిఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో ప్రధానంగా డ్రైనేజి సమస్యతోపాటు తాగునీటి సమస్య ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతా రాజారెడ్డి గ్రామ సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి, సి.రవీంద్రనాథ్‌రెడ్డి సుదర్శన్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రెడ్డి, జి.విజయభాస్కర్‌రెడ్డి, మండల యూత్ కన్వీనర్ లక్ష్మికాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దిరెడ్డి, అల్లం సత్యం, జగదీష్‌రెడ్డి, శ్రీరంగనాథరెడ్డి, అశోక్‌రెడ్డి, బి.సత్యనారాయణరెడ్డి, సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

కొండాపురంలో పింఛన్ వారోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సి.లక్ష్మిదేవి, వైఎస్ ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ శోభనబాబు, ఈఓఆర్డీ శశిధర్‌రెడ్డి, సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, కె.నాగేశ్వర్‌రెడ్డి, యూత్ కన్వీనర్ లక్ష్మికాంత్‌రెడ్డి, చింత రాజారెడ్డి, కొండురామిరెడ్డి, పి.రామాంజల్‌రెడ్డి, పెద్దిరెడ్డి, శేఖర్, జగదిష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

సింహాద్రిపురం : సింహాద్రిపురంలోని జగనన్న హౌసింగ్ కాలనీలో త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రమైన ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఆర్డీఓ వెంకటేశులు, మండల స్పెషలాఫీసర్ రవీంద్రనాథరెడ్డి సమక్షంలో ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ మాట్లాడుతూ ఇళ్ల లబ్ధిదారులు మొదటి స్టేజీ పూర్తై రెండవ స్టేజీలో ఉన్నవారికి గ్రామ ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సూచనలు ఇస్తూ త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేటట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ బాల గంగన్న, ఎంపీడీఓ కృష్ణమూర్తి, తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఏపీఎం మంజునాథ, మండల ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

లింగాల : మండల వ్యాప్తంగా ప్రభుత్వ పక్కాగృహాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం లింగాల ఎంపీడీఓ కార్యాలయంలో పక్కాగృహాల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కా గృహాల స్టేజ్ కన్వర్షన్ త్వరిత గతిన చేపట్టాలన్నారు. మండల వ్యాప్తంగా 1256 పక్కాగృహాలు మంజూరు కాగా.. 705 మాత్రమే ప్రొగెస్‌లో ఉన్నాయన్నారు. మిగిలిన వాటి పరిస్థితిపై సచివాలయాల వారీగా సమీక్షించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశులు, హౌసింగ్ డీఈ బాల గంగాధర, ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ శేషారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బాబురెడ్డి, సర్పంచ్‌లు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న రామ్మోహన్‌రెడ్డి, తదితరులు

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వర్షం వస్తే రోడ్లన్నీ జలమయమై కాలనీ వాసులందరూ ఇబ్బందులు పడుతుండేవారన్నారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల కృషితో సీసీ రోడ్డు, డ్రైన్ల నిర్మాణానికి రూ.70 లక్షలు మంజూరు చేశారన్నారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ సురేష్, వార్డు సభ్యుడు మహబూబ్ షరీఫ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సురేష్‌బాబు

చెన్నూరు : అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లతోపాటు సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని ఎంపీడీఓ గంగనపల్లి సురేష్‌బాబు, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్‌లు తెలిపారు. బుధవారం వారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీఆర్వోలు, కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో పలు పథకాలపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా పెన్షన్‌దారుడు మరణిస్తే వారి రేషన్‌కార్డులో వెంటనే అతని పేరు తొలగించి అతని భార్యకు పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిజిటల్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్‌తోపాటు సంక్షేమ పథకాలు వచ్చేలా అధికారులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గృహ నిర్మాణ విషయంలో అధికారులు ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ప్రతి శనివారం పర్యవేక్షించి అక్కడ జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసే బాధ్యత మీదే నన్నారు. అలాగే గ్రామ సచివాలయం-3లో స్వంత స్థలాలలో నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న 21 పక్కాగృహాలను పూర్తి చేసే విధంగా చూడాలని వారు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, గ్రామ సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు, వీఆర్వోలు, వలంటీర్లు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ



పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



పింఛన్‌ను అందజేస్తున్న నరేన్ రామాంజులురెడ్డి

జమ్మలమడుగు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ పింఛన్ కానుక కార్యక్రమాన్ని మండలాధ్యక్షురాలు హరిత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పాల్గొని నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు నాలుగున్నర సంవత్సరాల వరకు కేవలం రూ.1000 మాత్రమే పింఛన్ పంపిణీ చేశారు. అయితే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ ప్రభుత్వం వస్తే వృద్ధులకు, వితంతువులకు రూ.2000 పెన్షన్ ఇస్తామని ప్రకటించడంతో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఓట్లకోసం కేవలం మూడు నెలలు మాత్రమే రూ.2000 పెన్షన్ పెంచి ఇచ్చారన్నారు. ఇప్పుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఏడాది రూ.250 పెంచుకుంటూ ప్రస్తుతం రూ.2,750కి పింఛన్ పెంచి ఇస్తున్నారన్నారు. ప్రజలు గతంలో పింఛన్ కోసం గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి, పైగా నడవలేని వారు ఆటోలలో వెళ్లి పెన్షన్లు తెచ్చుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు వల్లంటీర్లు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి తెల్లవారకముందే పింఛన్‌ను అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండల పరిధి 12 పంచాయతీలలోని 104 మందికి నూతన వైఎస్ఆర్ పింఛన్ కానుకను స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి అందజేసి మాట్లాడారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి నూతన పెన్షన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, వైస్ ఎంపీపీ గజ్జల సుధాకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీరాములురెడ్డి, ఎంపీడీఓ రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : మండలంలోని దొమ్మరనంద్యాల గ్రామంలో ఉదయం 6 గంటలకు చావిడి దగ్గర నుంచి ప్రారంభమయ్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.